ఈనాడు
అమరావతి
కృష్ణా
గురువారం మార్చి 30, 2023 5



గురువారం మార్చి 30, 2023

# క్రీడా మహోత్సవం



ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా మహోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన క్రీడాకారిణి పోతినేని పద్మజబాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మంతో కలిసి జ్యోతిని వెలిగించారు. అనంతరం జరిగిన కవాతులో సుమారు ఎనిమిది విభాగాలు పాల్గొన్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5

ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
గురువారం 30 మార్చి 2023



# ఉషారామాలో స్పోర్ట్స్ డే

**ఉంగుటూరు, మార్చి 29:** యువత శారీ రక, మానసిక ధృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ క్రీడాకారిణి, ఎస్ఐఎస్ కబడ్డీ కోచ్ పోతినేని పద్మజాబాల అన్నారు. తేలప్రోలులోని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 15వ వార్షిక క్రీడా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పద్మజాబాలతోపాటు ఎముకల వైద్యుడు కాకర్ల గోపీకృష్ణ హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించిన పద్మజాబాల మాట్లాడారు. రన్నింగ్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో తమ ప్రతిభను చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. కళాశాల ఎనిమిది విభాగాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన మార్ఫాస్ట్ ఆహారాతులను ఆకట్టుకుంది. కళాశాల చైర్మన్ సుందర రామ బ్రహ్మం, డైరెక్టర్ కుర్రా రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కె.సత్యనారాయణ విజేతలను అభినందించారు.

సాక్షి
కృష్ణాజిల్లా
గురువారం । 30 । మార్చి । 2023




# ఘనంగా వార్షిక క్రీడా మహోత్సవం



**ఉంగుటూరు:** మండలంలోని తేలప్రోలులో ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో 15వ వార్షిక క్రీడా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ క్రీడాకారిణి పోతినేని పద్మజా బాల క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి మార్చ్‌పాస్ట్ చేసి ప్రారంభించారు. కళాశాలలోని ఎనిమిది విభాగాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖర్, ప్రిన్సిపాల్ ప్రసాద్ విజేతలను అభినందించారు.

ఆంధ్రప్రభ
కృష్ణా
ఎన్‌టీఆర్
గురువారం
30 మార్చి 2023
పేజీలు : 16
https://epaper.prabhanews.com



# ఉషారామలో ఘనంగా క్రీడా మహోత్సవాలు

**ఉంగుటూరు,మార్చి 29 (ప్రభన్యూస్):** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 15వ వార్షిక క్రీడా మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా మహోత్సవాన్ని ప్రముఖ క్రీడాకారిణి, కోచ్ పోతిన పద్మజబాల క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ధృఢత్వానికి దోహదపడతాయన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో కళాశాలలోని ఎనిమిది విభాగాల ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమ



ప్రతిభను చాటారు. విజేతలకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.